అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 216 | 15-09-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2 లో..

## జూబ్లీహిల్స్ టికెట్ నాకే.. గెలిస్తే మంత్రి పదవి కూడా: అంజన్ కుమార్ యాదవ్

- అసోం పర్యటనలో కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని
- భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపణ
- దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన
- మెడికల్ కాలేజీ, రింగ్ రోడ్డు, వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం
- నుమాలిగఢ్‌లో బయో-ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న మోదీ

# నన్ను తిట్టినా భరిస్తాను.. . కానీ...!:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రముఖ గాయకుడు, భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని, ఈశాన్య రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకు స్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.



వార్త 2లో

# ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ



ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ భాగం
ఉదయం టీ నుంచి రాత్రి భోజనం వరకు
12% శ్లాబులోని 99 శాతం వస్తువులు ఇప్పుడు 5% పరిధిలోకి
పారదర్శక విధానాలతో 1.5 కోట్లకు పెరిగిన పన్ను చెల్లింపుదారులు
రూ. 22.08 లక్షల కోట్లకు చేరిన జీఎస్టీ వసూళ్లు
రాష్ట్ర మంత్రుల భాగస్వామ్యంతోనే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు

ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

వార్త 2లో

# ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి

- ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం
- కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ
- ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్
- అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం చేస్తామని హామీ

వివరాలు 2 లో..



# కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర వీడకపోవడం సిగ్గుచేటు

## హరీశ్ రావు

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయట్లేదని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకపోవటంపై హరీశ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దునిద్ర వీడకపోవడం సిగ్గుచేటు అని విమర్శిం చారు. రాష్ట్రంలోని



విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఉందని హరీశ్ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరమని, విద్యాసంస్థలు బంద్ ప్రకటించి నప్పటికీ సిఎం నోరు మెదపట్లేదని ధ్వజమెత్తారు. టెండర్లు పిలి చేందుకు ఉన్న డబ్బులు.. బకాయిలు చెల్లించేందుకు లేవా? అని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే టెండర్లు పిలుస్తున్నారని కాంగ్రెస్ ను హరీశ్ రావు దుయ్యబట్టారు.



వార్త 2లో

# మేధా హైస్కూల్‌పై విద్యాశాఖ కీలక నిర్ణయం..

సికింద్రాబాద్ పరిధి బోయినపల్లిలో డ్రగ్స్ తయారీ కేంద్రంగా కొనసాగుతున్న మేధా హైస్కూల్‌పై విద్యాశాఖ ఉన్నతా ధికారులు కొరడా ఝుళిపించారు.

# రాజగోపాల్ రెడ్డిపై ఫిర్యాదు వస్తే చర్చిస్తా



## మల్లు రవి షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్,

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డిపై ఫిర్యాదు వస్తే చర్చిస్తానని చెప్పుకొచ్చారు. రాజగోపాల్ రెడ్డిపై ఎవరో ఇంట్రెస్ట్ చూపిస్తే కమిటీ చర్చించదని స్పష్టం చేశారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా మల్లు రవి మీడియాతో మాట్లాడారు .అలాగే, సిద్దిపేట డీసీసీ నర్సారెడ్డిపై గజ్వేల్ దళితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంపై నర్సారెడ్డిని వివరణ ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. పూజల హరికృష్ణపై ఫిర్యాదు వస్తే వివరణ అడిగామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో చేరికలను ఆహ్వానించామని తెలిపారు. ఇంట్రెస్ట్ ఉన్న నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరాలని సూచించారు. మీడియా ముందు అంతర్గత విషయాలు మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు మల్లు రవి.



# క్రమశిక్షణ కమిటీతో భేటీ.. దళితుల సహకారం తోనే ఎదిగాను: నర్సారెడ్డి

వార్త 2లో

# నన్ను తిట్టినా భరిస్తాను... కానీ...!: ప్రధాని మోదీ

అసోం పర్యటనలో కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని

భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపణ

దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన

మెడికల్ కాలేజీ, రింగ్ రోడ్డు, వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం

నుమాలిగఢ్‌లో బయో-ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న మోదీ

అక్షరకలం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రముఖ గాయకుడు, భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని, ఈశాన్య రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటించిన రోజు, 'పాటలు పాడేవారికి, డ్యాన్సులు చేసేవారికా మోదీ భారతరత్న ఇచ్చేది?' అని నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి" అని తెలిపారు. తనను ఎవరైనా దూషించినా తాను శివుడిలా విషాన్ని దిగమింగుతానని, కానీ ఈశాన్య ప్రజలు ఆరా ధించే వ్యక్తిని అవమానిస్తే మాత్రం సహించలేనని ఆయన భావో ద్వేగంగా అన్నారు. అంతకుముందు, మంగళ్‌దోయ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కొత్త మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, జీఎన్ఎం స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు గువాహటిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఉద్దేశించిన రింగ్ రోడ్డు ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నదిపై నిర్మించనున్న కురువ-నారెంగి వంతెన పనులను కూడా ప్రారంభించారు. భూపేన్ హజారికా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు శనివారమే అసోంకు వచ్చినట్లు ప్రధాని గుర్తుచేశారు. ఈ పర్యటనలో భాగంగా, గోలాఘాట్ జిల్లాలోని నుమాలిగఢ్‌లో ఏర్పాటు చేసిన బయో-ఇథనాల్ ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అలాగే, నుమాలిగఢ్ రిఫైనరీ లిమిటెడ్‌లో పాలీప్రొఫైలిన్ ప్లాంట్‌కు శంకు స్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ

ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ భాగమైందన్న నిర్మలా సీతారామన్

ఉదయం టీ నుంచి రాత్రి భోజనం వరకు ప్రతిచోటా దాని ప్రభావం

12% శ్లాబులోని 99 శాతం వస్తువులు ఇప్పుడు 5% పరిధిలోకి

పారదర్శక విధానాలతో 1.5 కోట్లకు పెరిగిన పన్ను చెల్లింపుదారులు

రూ. 22.08 లక్షల కోట్లకు చేరిన జీఎస్టీ వసూళ్లు

రాష్ట్ర మంత్రుల భాగస్వామ్యంతోనే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాం కాలతో సహా వివరించారు. పన్ను వర్గీకరణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గం దరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ పెరుగుదల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. తనపై కొందరు విమర్శలు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తన పని అని అంటున్నారని, కానీ తాము దేశం కోసం పని చేస్తున్నామని ఆమె అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభం నుంచి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు భాగస్వాములుగా ఉన్నారని, అన్ని నిర్ణయాలు సమష్టిగానే తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ టికెట్ నాకే.. గెలిస్తే మంత్రి పదవి కూడా: అంజన్ కుమార్ యాదవ్

టికెట్‌తో పాటు, గెలిస్తే మంత్రి పదవి కూడా ఇవ్వాలని డిమాండ్

తాను స్థానికుడినని, ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య

అధిష్ఠానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమన్న దానం

పార్టీ ఫిరాయింపుపై స్పీకర్ నోటీసులు ఇంకా రాలేదన్న ఎమ్మెల్యే

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి కాంగ్రెస్ పార్టీలో రాజుకుంటోంది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కేవలం టికెట్ ఆశించడమే కాకుండా, తాను గెలిస్తే మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన పార్టీ అధిష్ఠానా నికి షరతు విధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన అంజన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో తాను పోటీ చేయాలని స్థానిక ప్రజలు బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. "నా ఓటు కూడా ఇక్కడే ఉంది. నేను స్థానికుడిని. గతంలో సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను" అని ఆయన గుర్తుచేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తాను అండగా నిలిచానని, ఇప్పుడు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న తమ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం దక్కలేదని అంజన్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుకే తనకు జూబ్లీహిల్స్ టికెట్‌తో పాటు, గెలిచిన తర్వాత మంత్రి పదవి కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌కు యూత్ కాంగ్రెస్ కోటాలో ఎంపీగా అవకాశం కల్పించారని, అతడు నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేశాడని చెప్పారు.

## ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధం: దానం

మరోవైపు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అధిష్ఠానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ నుంచి తనకు ఇంకా ఎలాంటి నోటీసులు అందలేదని ఆయన తెలిపారు. నోటీసులు వచ్చాక అన్ని అంశాలు పరిశీలించి తగిన సమాధానం ఇస్తానని దానం నాగేందర్ పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి

ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం

కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు

బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ

ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్

అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం చేస్తామని హామీ

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. "అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదే హాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇం తవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్ (ఛోటే భాయ్)ను బీజేపీ (బడే భాయ్) ఎందుకు కాపాడుతోంది? వీరి మధ్య ఉన్న ఈ అపవిత్ర బంధం ఏమిటి?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. "మేం అధికారంలోకి వచ్చిన రోజున ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఆరుగురు కార్మికులను సజీవ సమాధి చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తాం. కాంగ్రెస్ నాశనం చేసిన ప్రతిదానికీ సమాధానాలు రాబడతాం" అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పులోని కొంత భాగం కూలిపో వడంతో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగినప్పుడు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) సహాయంతో దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తు న్నారు. ప్రమాదం జరిగిన 14 కిలోమీటర్ల లోపల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గాలింపు చర్యల అనంతరం పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్ ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మార్చి 9న, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని మార్చి 25న వెలికితీశారు. కాగా, శ్రీనివాస్ (ఉత్తర ప్రదేశ్), సన్నీ సింగ్ (జమ్మూ కాశ్మీర్) సహ జార?ండ్‌కు చెందిన సందీప్ సాహు, జెగ్తా జెస్, సంతోష్ సాహు, అనూజ్ సాహు మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదు.

# మేధా హైస్కూల్‌పై విద్యాశాఖ కీలక నిర్ణయం..

మేడ్చల్,

సికింద్రాబాద్ పరిధి బోయినపల్లిలో డ్రగ్స్ తయారీ కేంద్రంగా కొనసాగుతున్న మేధా హైస్కూల్‌పై విద్యాశాఖ ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించారు. మేధా హైస్కూల్‌ను విద్యాశాఖ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. బాలానగర్ మండల విద్యాశాఖ అధికారి హరీశ్ చంద్ర ఆదేశాలతో.. ఈ హైస్కూల్‌ను సీజ్ చేశారు. అంతేకాకుండా స్కూల్‌కు సంబంధించిన అన్ని అనుమతులను విద్యాశాఖ రద్దు చేసింది. ఈ మేధా హైస్కూల్‌ను సోమవారం నాడు విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. అనంతరం ఈ హైస్కూల్‌ను శాశ్వతంగా మూసి వేయనున్నారు. ఈ స్కూల్‌లో ప్రస్తుతం 130 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వారిని ఇతర స్కూళ్లలో జాయిన్ చేసేందుకు విద్యా శాఖ అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సికింద్రాబాద్ పరిధి ఓల్డ్ బోయినపల్లిలోని మేధా హైస్కూల్‌పై రెండ్రోజుల క్రితం ఈగల్ టీమ్ దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా స్కూల్ వేదికగా భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించింది. అందుకు సంబంధించి హైస్కూల్ ప్రిన్సిపల్‌తోపాటు పలువురిని అరెస్ట్ చేశారు. విద్యార్థుల తరగతి గదుల పక్కనే.. ఎవరికీ అనుమానం రాకుండా ఈ డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. అందుకు సంబంధించి లక్షలాది రూపాయిల విలువైన డ్రగ్స్‌ను ఈ సందర్భంగా ఈగల్ టీమ్ స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో మేధా హైస్కూల్‌కి గతంలో జారీ చేసిన అన్ని అనుమతులు రద్దు చేయడంతోపాటు శాశ్వతంగా మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.




# హిందీని ఆ ఒక్క రంగానికే పరిమితం చేయొద్దు: అమిత్ షా

సైన్స్, టెక్నాలజీ, న్యాయ రంగాల్లోనూ హిందీ వాడాలన్న అమిత్ షా

ప్రాంతీయ భాషలకు హిందీ పోటీ కాదు, స్నేహితురాలు మాత్రమేనని స్పష్టం

తమ మాతృభాషలోనే లేఖలు రాయాలంటూ సీఎంలకు కేంద్ర హోంమంత్రి పిలుపు

అంతర్జాతీయ వేదికలపై హిందీకి మోదీ గౌరవం పెంచారని ప్రశంస

పిల్లలకు మాతృభాషలోనే బోధించాలని తల్లిదండ్రులకు సూచన

హిందీని కేవలం సంభాషణలకు, అధికారిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయకూడదని, సైన్స్, టెక్నాలజీ, న్యాయం, పోలీసు యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. హిందీ దివస్ సందర్భంగా ఆదివారం జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ-20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. బానిసత్వపు చిహ్నాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు)లో భాషలకు కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పిన మాటలను ఆయన ఉటంకించారు. 'స్వరాజ్, స్వధర్మం, స్వభాష' అనే మూడు అంశాలు దేశ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. పిల్లలకు వారి మాతృభాషలోనే విజ్ఞానాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. వేరే భాషలో నేర్చుకోవడం వల్ల పిల్లల అభ్యాస సామర్థ్యం 30 శాతం వరకు తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 'భారతీయ భాషా అనుభాగ్' ఏర్పాటుతో అధికార భాషా విభాగం ఇప్పుడు పూర్తిస్థాయి శాఖగా మారిందని ఆయన తెలిపారు.

# క్రమశిక్షణ కమిటీతో భేటీ.. దళితుల సహకారంతోనే ఎదిగాను: నర్సారెడ్డి

హైదరాబాద్:

క్రమశిక్షణ కమిటీతో సిద్ధిపేట డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి భేటీ ముగిసింది. గతంలో నర్సారెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని కమిటీ ఆయనకు ఆదేశాలు జారీ చేసింది. తాను ఎవరినీ కించపర్చలేదని, దళితుల సహకారంతోనే ఎదిగానని చెప్పారు. దళితులకే పదవులు ఎక్కువ ఇచ్చానని, కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మునుగోడు కాంగ్రెస్ ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డిపై తమకు ఫిర్యాదు రాలేదని కమిటీ సభ్యుడు, ఎంపి మల్లు రవి తెలిపారు. లేదంటే పిసిసి అయినా చెప్పాలని, తమకు ఫిర్యాదు రాలేదు కాబట్టే చర్చించలేదన్నారు. స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని, అందరూ సంయమనం పాటించాలని మల్లు రవి సూచనలు చేశారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి తన పార్టీ ఎస్‌సి సెల్ నాయకుడిపై చేయి చేసుకున్నాడు. దీంతో నర్సారెడ్డిపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో ఆయన క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

## అంధ బాలుడి కుటుంబానికి అండ

## ఏడున్నర లక్షల చెక్కు అందచేత

సంగారెడ్డి

సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా..వికాస్‌కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్‌లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నీలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా రూ. 7.50 లక్షల చెక్కును వికాస్ కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంధుడైన వికాస్ గానం చేసిన పాటలకు జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వికాస్‌కు స్మార్ట్ ఫోన్‌ను కొనుగోలు చేసి అందజేశారు. తాను ఇచ్చిన నగదుతో అప్పు తీర్చడమే కాకుండా.. యూట్యూబ్ చానల నిర్వహించుకునేందుకు మిగిలిన మొత్తాన్ని వినియోగించాలంటూ వికాశ్ కుటుంబ సభ్యులకు పీసీసీ వర్కిగ్ ఆ డబ్బుతో అప్పును పూర్తి తీర్చడమే కాకుండా యూట్యూబ్ ఛానల్ నిర్వహణకు మిగిలిన మొత్తాన్ని వెచ్చించాలని వికాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. బాగా చదువుకుని కలెక్టర్ అవడమే తన లక్ష్యమని వికాస్ నాయక్ ఈ సందర్భంగా జగ్గారెడ్డికి వివరించారు. అనంతరం స్వయంగా ఆయనే కారును ఏర్పాటు- చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపించారు.

# పాలమూరు ఎత్తిపోతలకు గండికొడితే ఊరుకోం: నాగం

మహబూబ్‌నగర్

:పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గండి కొట్టి నల్లగొండ జిల్లాకు నీటిని తరలించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసేందుకు పూనుకుంటే పార్టీలకతీతంగా ఉద్యమిస్తానని హెచ్చరించారు. అందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో పెద్దదిగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటు-న్నదని నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. అలాంటి ప్రయత్నాలు మానుకోకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని నాగం
జనార్దన్ రెడ్డి హెచ్చరించారు.

# నేపాల్ ప్రధాని సుశీల కర్కికి మోడీ అభినందనలు

ఇంఫాల్,

నేపాల్ తొలి మహిళా ప్రధానమంత్రిగా నియమితులైన సుశీల కర్కి కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆమె నియామకం మహిళా సాధికారతకు ఒక ఉజ్వల ఉదాహరణ అని అన్నారు. నేపాల్ భారత్‌కు సన్నిహిత దేశమని, 140 కోట్ల భారత ప్రజానీకం తరపున ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మాట్లాడుతూ ప్రధాని అన్నారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

## ఎపిలో మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్

అమరావతి

పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# నిండుకుండలా గాజులదిన్నె

కర్నూలు,

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కర్నూలు జిల్లాలోని ప్రధాన జలాశయమైన గాజుల దిన్నె ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతోంది. మూడేళ్ల తర్వాత ఈ ప్రాజెక్టు నిండింది. ఇన్‌ఫ్లో పెరగడంతో మూడు గేట్లు- ఎత్తి 10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నిండుకుండలా ఉన్న జలాశయాన్ని చూసి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

## తుదిదశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు

## పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయనగరం

భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ-కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు- గుర్తించామని చెప్పారు.

# బోధన్ ఎస్‌బిఐలో క్యాష్ చోరీ

## సిసి పుటేజీ ఆధారంగా బాలుడు చేసినట్లు గుర్తింపు

నిజామాబాద్,

చిన్న పిల్లలను ఉపయోగించుకుని నేరాలు చేయించే వ్యక్తులను మనం సినిమాల్లో చూస్తుంటాం. చిన్న పిల్లలకు ఒక పని అప్పజెప్పి వెనకాల నుంచి గమనిస్తూ ఉంటారు కేటుగాళ్లు. దీనిలో అసలు విషయం ఏంటంటే.. ఆ బాలుడు నేరం చేసేటప్పుడు దొరికిపోయినా గమనిస్తున్న వాడు మాత్రం పరార్ అయిపోవచ్చు. ఒకవేళ బాలుడే పట్టుబడి మైనర్ అయితే.. జైలు శిక్షకు బదులుగా జ్యువైనల్ హోమ్‌కి పంపిస్తారనే విషయం నిందితులకు బాగా తెలుసు. ఇదే అదునుగా చిన్నారులతో నేరాలు చేయించే అనేక సీన్లు సినిమాల్లో దర్శనమిస్తుంటాయి. తాజాగా అలాంటి ఘటనే ఒకటి బోధన్ లో వెలుగు చూసింది. నిజామాబాద్ జిల్లా బోధన్ భారతీయ స్టేట్ బ్యాంకులో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 8వ తేదీన బ్యాంకులో రూ.5లక్షలు చోరీకి గురైనట్లు- బ్యాంక్ అధికారి నాగనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో సీసీ పుటేజీలను పరిశీలించగా.. ఓ 12 ఏళ్ల బాలుడు క్యాష్ కౌంటర్ వైపు వెళ్లి చోరీ చేసినట్లు- గుర్తించారు. బాలుడు చోరీ చేసే సమయంలో మరో ఇద్దరు అతనికి సహకరించినట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. అన్ని కోణాల్లో విచారణ జరిపి నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు.

# యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

## మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,

రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు- మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా ఉండం' అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో తేడాలు

## రియల్టర్ శ్రీకాంత్ రెడ్డి హత్యపై పోలీసులు

హైదరాబాద్,

: కుషాయిగూడ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన విషయాలను కుషాయిగూడ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో ఆయన వ్యాపారం చేస్తున్నాడు. అయితే, లాలాపేట్‌కు చెందిన డానియల్, ధన్‌రాజ్‌లను బౌన్సర్లుగా పెట్టుకున్నాడు . వీరిద్దరిపైనా లాలాపేట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్లు- ఉన్నాయి. భోగారంలో ఓ భూమి విషయంపై శ్రీకాంత్ రెడ్డి డీల్ చేస్తున్నాడు. అందులో సహాయం చేసినందుకు డానియల్, ధన్‌రాజ్‌కు ఒక్కొక్కరికి రూ. కోటి ఇస్తానని ఆయన హామీ ఇచ్చాడు. కానీ డబ్బు ఇవ్వకుండా జాప్యం చేశాడు శ్రీకాంత్ రెడ్డి. ఆయనను తొలగించి ల్యాండ్ సెటిల్‌మెంట్‌ను చేసి డబ్బులు తామే తీసుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. గతంలో ధనరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో పనిలో నుంచి తీసేశాడు శ్రీకాంత్ రెడ్డి. అయితే, మళ్లీ తిరిగి కొద్దిరోజుల క్రితమే ధనరాజును పనిలో చేర్చుకున్నాడు శ్రీకాంత్ రెడ్డి. వ్యక్తిగత గొడవలు, ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయంలో కక్ష పెంచుకున్నాడు ధనరాజ్. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డిని నిందితులు హత్య చేసినట్లు కుషాయిగూడ పోలీసులు అనుమానిస్తున్నారు.

# పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

## దాడిచేసి పట్టుకున్న ఈగిల్ టీమ్

హైదరాబాద్,

మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ఫాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తు న్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ఫాజోలం, అల్ఫాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు- రూ.20 లక్షల నగదు, కల్లులో కలిపే పౌడర్‌ని కూడా సీజ్ చేశారు.

# కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

## కుంటలో పడి తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం

కొమురంభీం

వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రేణు అగర్వాల్ హత్య కేసులో పురోగతి

## ఇద్దను నిందితులను పట్టుకున్న పోలీసులు

## పనికి పెట్టుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కమిషనర్

హైదరాబాద్,

నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు- పోలీసులు తెలిపారు. నిందితులను రాంచీలో పట్టుకున్నట్లు- వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరించారు. హత్య అనంతరం నిందితులు క్యాబ్‌లో రాంచీకి పరారైనట్లు చెప్పారు. హఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వెళ్లి అక్కడి నుంచి రైలులో రాంచీకి వెళ్లామనుకున్నారనీ.. అయితే అక్కడ పోలీసుల కదిలికలు చూసి క్యాబ్ తీసుకుని పరారయ్యారని వివరించారు. ఈ హత్యక్రమంలో సిపి పలు సూచనలు చేశారు. ఇంట్లో ఎవరినైనా ఇంట్లో పనికి పెట్టుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి నేపథ్యం గురించి ఆరా తీయాలని పేర్కొన్నారు. మొత్తం 7 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు. రోల్డ్ గోల్డ్ నగలు చూసి ఇంట్లో భారీగా బంగారం ఉందని నిందితులు భావించారని తెలిపారు. కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడు.. మరొకరు కలిసి ఆమెను చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి.. చిత్రహింసలు పెడుతూ.. తలపై కుక్కర్‌తో కొట్టి హత్య చేశారు. నగదు, బంగారం దోచుకెళ్లారు. హత్య చేశాక.. అదే ఇంట్లో తాపీగా స్నానం చేసి.. యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపైనే పరారయ్యారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిని సవాల్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

# హైదరాబాద్ మెట్రోలో యువకుడి అసభ్యత

## వైరల్‌గా మారిన సోషల్ మీడియా వీడియో

హైదరాబాద్,

మెట్రోలో ఓ యువకుడు అసభ్యకరమైన పని చేసిన సంఘటన కలకలం రేపింది. రద్దీగా ఉన్న మెట్రో బోగీలోకి ఓ యువకుడు ఎక్కి, ప్యాంట్ జిప్ తీసి ఓ యువతిని వెనుక నుంచి తాకుతూ శునకానందం పొందాడు. పక్కనున్న ఓ ప్రయాణికుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది ఎప్పుడు, ఏ స్టేషన్ లో జరిగిందో తెలియాల్సి ఉంది, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పబ్లిక్ లో ఇలా చేయడం చాలా అవమానకరమని మండిపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు విదేశాలలో మాత్రమే జరిగేవని, ఇప్పుడు భారత్ లో జరగడం మన సంప్రదాయలకు ముప్పు వాటిల్లుతుందున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# లోయర్ మానేర్ డ్యామ్‌లో వలకు చిక్కిన అరుదైన చేప

కరీంనగర్,

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో లోయర్ మానేర్ డ్యామ్ లో వలకు అరుదైన భారీ చేప చిక్కింది. రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోళ్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజువారి లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం మానేరు డ్యామ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ- చేప భారీ సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇట్లాంటి చేప ఇప్పటివరకు లోయర్ మానేరు రిజర్వాయర్ లో కనిపించలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తర ప్రదేశ్ కు చెందిన చేపగా పలువురు చెబుతున్నారు. ఈ వెరైటీ- చేప చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

# పహల్గాం దాడిని అప్పుడే మర్చారా?

న్యూఢిల్లీ

ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితో పాటు-, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉందదాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు- అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

# దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

## యువత ఇందులో భాగస్వామ్యం కావాలి

## మిజోరంలో రూ. 9వేల కోట్లతో

## పలు అభివృద్ది పనులు

## ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

గ్యాంగ్‌టక్,

దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రచ్చకెక్కుతున్న రాజ్యాంగ వ్యవస్థలు

దేశానికి మూల స్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహక వ్యవస్థలు ఇటీవల తరచూ వివాదాస్పదమవుతున్నాయి. ఆ వ్యవస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దలు కొందరు గతి, శ్రుతి తప్పి వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తితో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఆదర్శప్రాయంగా ఉండవలసినవారు పరిధులను అతిక్రమిస్తున్నారు. వారికి రాజ్యాంగపరంగా సంక్రమించిన స్వతంత్ర ప్రతిపత్తి, విచక్షణాధికారాలు దారి తప్పుతున్నాయి. వరుసగా సంభవిస్తున్న ఈ అవాంఛనీయ పరిణామాలు పౌర సమాజాన్ని కలవర పరుస్తున్నాయి. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవానికి సార్థకత లేకుండా పోతుందేమోనని భయమవుతున్నది.గత మే నెలలో సాక్షాత్తు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ న్యాయస్థానాలపై విరుచుకుపడిన తీరు ప్రజలను నిరుత్తరులను చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి నివేదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆమోదముద్ర వేయకుండా విపరీతమైన కాలయాపన చేయడాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం దాకా వెళ్లింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పు చెప్తూ రాష్ట్రపతి ముందుకువచ్చిన బిల్లులపై మూడు నెలల్లోపు, రాష్ట్రపతికి నివేదించాల్సిన బిల్లులపై గవర్నర్ నెలలోపు నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసిం ది. లేకుంటే ఆ బిల్లులు గవర్నర్ లేదా రాష్ట్రపతి ఆమోదం పొందినట్టుగానే భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. వివిధ రాష్ట్రాలలో ఆయా అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులు చట్టరూపం దాల్చే క్రమంలో తలెత్తుతున్న విపరీత ధోరణులకు ఇదొక హెచ్చరిక. అంతేకాదు, తిరిగి రెండవసారి అసెంబ్లీ పంపిన బిల్లు గవర్నర్ ఆమోదించాల్సిందేనని తీర్పుచెప్పింది. ఈ తీర్పు మమ్మాటికీ సమంజసమైనది. కానీ, ఈ తీర్పు ఎందుకనో ఏ మాత్రం సంబంధం లేని అప్పటి రాజ్యసభ అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి అయిన జగదీప్ ధన్‌కడ్‌కు అసహనాన్ని కలిగించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్-142 ప్రకారం న్యాయవ్యవస్థకు సంక్రమించిన అధికారాలు ప్రజాస్వామ్య శక్తులపై అణ్వాయుధ క్షిపణి కాకూడదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో దొరికిన నోట్ల కట్టల వ్యవహారం సంగతేమిటని ఎదురుదాడికి దిగారు.రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న ధన్‌కడ్ సుప్రీంకోర్ట్ తీర్పుపై ఆ స్థాయిలో స్పందించిన వైనం ఒక సంచలనాన్ని సృష్టించింది. విశేషమేమంటే పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా ధన్‌కడ్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పు తిప్పలు పెట్టా రు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిరూపమైన చట్టసభలు లేదా సభ్యులు వివిధ సందర్భాల్లో స్పీకర్, గవర్నర్ చర్యలపై కోర్టులను ఆశ్రయించే దారులు నానాటికి విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ముంబైలో మహారాష్ట్ర బార్ కౌన్సిల్ సభలో మాట్లాడుతూ%శ్రీ% చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థల మధ్య సమన్వయం ఉండాలని ఆ మూడింటికంటే రాజ్యాంగం సర్వోన్నతమైనదని స్పష్టం చేశారు. చట్టసభలకు సంబంధించి ఇటీవల సుప్రీం వెలువరించిన రెండు సంచలన తీర్పులకూ కేం ద్ర బిందువు తెలంగాణ కావడం విశేషం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది అధికార కాంగ్రెస్ వైపు జారుకున్న వివాదం ఒకటైతే, గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామక ఉదం తం రెండవది. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదులు అంది నెలలు గడుస్తున్నా ఉలు కు పలుకు లేకపోవడంతో బీఆర్ఎస్ న్యాయస్థానాలను ఆశ్రయించింది. ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేల వివాదంపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఇక తెలంగాణ స్పీకర్ నిర్ణయం కోసం దేశ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ గవర్నర్ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు ఇటీవల రద్దుచేసింది. ఈ వ్యవహారంలో గవర్నర్ చర్య పట్ల కోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, ఈ కేసులో వెలువడే తుది తీర్పు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల చరిత్రలో కొత్త అధ్యాయం కాగలదని న్యాయ నిపుణులు ఆశిస్తున్నారు.దేశ చరిత్రలో అధికారం కోసం, రాజకీయాల కోసం జరిగే పార్టీల పెనుగులాటలో దశాబ్దాలుగా తలదూరుస్తున్న గవర్నర్ల అసెంబ్లీ స్పీకర్ల పాత్ర తరచుగా వివాదాగ్రస్థమవుతున్నది. గవర్నర్లను నియమించేది రాష్ట్రపతి అయినప్పటికీ నిర్ణయించేది కేంద్ర మంత్రివర్గం. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు తమ పార్టీకి చెందినవారికి లేదా విధేయులకు రాజకీయ పునరావాసంలో భాగంగా గవర్నర్‌ల నియామకాలు చేస్తున్నాయి. రాజకీయాలకు అతీతమైన పెద్ద మనుషులను గవర్నర్లుగా నియమించాలన్న సర్కారియా కమిషన్ సిఫారసు అటకెక్కింది. పూర్వాశ్రమ రాజకీయ వాసనలు వదలని గవర్నర్లు తమ చర్యలతో యథాశక్తి స్వామిభక్తిని ప్రకటిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న వారి సమూహంలో లేని పార్టీల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను సతాయించే కొందరు గవర్నర్ల వ్యవహార శైలి నిరంతరంగా వివాదాలకు కారణమవుతున్నది. ఎన్నికైన మరుక్షణం నుంచి అసెంబ్లీలో అందరి పెద్దగా మన్ననలు పొందాల్సిన స్పీకర్ నిర్ణయాలు వివిధ సందర్భాల్లో తీవ్ర వివాదాలకు దారితీశాయి. పూర్వాశ్రమ రాజకీయ సంబంధాలను పూర్తిగా తెంచుకోలేని బలహీనత స్పీకర్ వ్యవస్థను వెంటాడుతున్నది. ఈ అనర్థాలకు మరో కారణం స్పీకర్లకు, గవర్నర్లకు సంక్రమించిన విచక్షణాధికారం. ఆ అధికారానికి హేతుబద్ధమైన పరిధి, పరిమితి ఉంటే బాగుండేది. రాజ్యాంగ నిర్మాతలు స్పీకర్, గవర్నర్ వ్యవస్థలకు అపారమైన గౌరవం ఇచ్చారు. వారిపై నమ్మకం ఉంచారు. అందుకనే విచక్షణాధికారాల లోతుల్లోకి పోలేదు. ముందు కాలాలలో ఇలా రకరకాల వైపరీత్యాలు సంభవిస్తాయని వారనుకోలేదు. ఇంత జరిగినా కేంద్రం సుప్రీం కోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేస్తూ బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ల నిర్ణయాలకు కాల పరిమితి విధించడం తగదని నివేదించింది. దేశంలోని అత్యున్నత రాజ్యాంగవ్యవస్థల మధ్య వైవిధ్యం సరే, వైరుధ్యం మంచిది కాదు.ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విచక్షణాధికారాల విషయంలో సమంజసమైన విధివిధానాల రూపకల్పనకు పార్లమెంటు ఒక రాజ్యాంగ సవరణకు ముందుకురావాలని ప్రజాస్వామ్య ప్రియులు, న్యాయశాస్త్ర కోవిదులు కోరుకుంటున్నారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ ప్రభుత్వం కేసు నుంచి నిన్నమొన్నటి తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపు, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకం కేసుల వరకు వివిధ కీలక సందర్భాల్లో కోర్టులు ఒక అడుగు ముందుకువేసి ప్రజాస్వామ్యాన్ని పదిలపరిచాయి. త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తొలగించిన 65 లక్షల ఓటర్ల వ్యవహారంలో వివరాలు కోరుతూ సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కు జారీచేసిన ఆదేశాలు దేశవ్యాప్తంగా పెను దుమారం సృష్టిస్తున్నాయి. ఏదేమైనా రాజ్యాంగ వ్యవస్థలు రచ్చకెక్కడం, న్యాయవ్యవస్థను బలహీనపరచాలనుకోవడం దేశానికి క్షేమదాయకం కాదు. కొసమెరుపు: ఇటీవల తమిళనాడులోని మనోన్మణియన్ సుందరనార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో జీనా జోసెఫ్ అనే విద్యార్థిని గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడానికి నిరాకరించారు. అదేమని మీడియా ప్రశ్నించగా, 'గవర్నర్ తమిళనాడు రాష్ట్రానికి, ప్రజలకు వ్యతిరేకి. అందుకే అని సమాధానమిచ్చారు. ఇదే సంక్షోభానికి సంకేతం?

## మాజీమంత్రి కాకాణికి షరతలుతో బెయిల్

### తెలుగు రాష్ట్రాలు దాటి వెళ్లరాదని హైకోర్టు ఆంక్షలు

**అమరావతి,**

మైకా అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. కాకాణికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో కాకాణి రిమాండ్‌లో ఉన్నారు. దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్ట్ షరతు విధించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని కండీషన్ పెట్టింది. ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది. మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ-12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి రావటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. స్పెషల్ రూం కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

## పులివెందులపై మార్ఫింగ్ వీడియోల పోస్ట్

### అంబటిపై ఎస్పీకి ఫిర్యాదు

**గుంటూరు**

మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబుపై గుంటూరు ఎస్పీకి గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో హరిబాబు మాట్లాడారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓట్లు రిగ్గింగ్ చేశారంటూ అంబటి రాంబాబు తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ వీడియోలను పోస్ట్ చేసిన అంబటిపై చర్యలు తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు హరిబాబు. పశ్చిమ బెంగాల్‌లో 2023లో జరిగిన ఎన్నికల వీడియోను మార్ఫింగ్ చేసి ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఫైర్ అయ్యారు. 2024లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ మారకపోవడం దారుణమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ వీడియోలు పెట్టి టీ-డీపీపై బురద జల్లారని మండిపడ్డారు. ఫేక్ వీడియోలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీకి పరిపాటిగా మారిపోయిందని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అంబటి రాంబాబు జైలుకు వెళ్లడం ఖాయమని వడ్రాణం హరిబాబు వార్నింగ్ ఇచ్చారు.

## పాతకక్షలకు వ్యక్తి దారుణ హత్య

**నెల్లూరు,**

నగరంలో పాత కక్షలు ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. నెల్లూరు అలంకార్ సెంటర్‌లో కొందరు వ్యక్తులు ఓ యువకుడిని దారుణంగా హత్య చేశారు. లైక్ అనే యువకుడిపై దుండుగులు కత్తితో దాడి చేయడంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. నూర్ అనే యువకుడికి లైక్‌కి పాత కక్షలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలోనే హత్య జరిగిన ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. ఒకప్పుడు వీరిద్దరు స్నేహితులుగా ఉన్నట్లు- తెలుస్తోంది. కానీ, కొద్ది రోజుల క్రితమే మనస్పర్ధలు వచ్చి విడిపోయారని సమాచారం. ఈ నేపథ్యంలో హత్య జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లైక్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## భారీ వర్షాలతో కలెక్టర్ అప్రమత్తం

### విజయవాడలో పలు ప్రాంతాల్లో పర్యటన

**విజయవాడ,**

:ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు-పై నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర తో కలసి నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 గంటల నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్ఐ రోడ్, దేవీనగర్, మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని... రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు-చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు-చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాల ఏర్పాటు-చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు మున్నేరుతో పాటు- పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు- ముందు జాగ్రత్తగా లోతట్టు- ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ- ఎ÷-లానర్ కె.సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

### పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ

**విజయవాడ,**

ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు

### పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు

**రాజమండ్రి,**

ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల, తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు బరహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ ఏర్పాట్లను సమీక్షించారు. సమీక్షలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

### ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం

### సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం

### జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు

### రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం

### రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

### కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ

### అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు

**అనంతపురం,**

:సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధ్రుతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అకృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అకృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అకృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88.8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'త్రిముఖ' అనే టాలీవుడ్ మూవీలో ఆకృతి హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన ప్రథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు..



ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు టోర్నీ 2025లో ఆడుతున్న ప్రథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు. లక్నోకు చెందిన అకృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల




ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అకృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, ఆకృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అకృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతంలో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమయ్యాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.



# అత్యధిక స్కోర్లు చేసిన జట్లలో భారత్ అగ్రస్థానం

## ఆసియా కప్ టీ20 చరిత్రలో రికార్డు

టీ20 క్రికెట్ అంటే పరుగుల పండుగ. బ్యాటర్లకు ఎక్కువగా కలిసొస్తుందని క్రికెట్ ప్రేమికులు కూడా భావిస్తారు. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది. బ్యాట్స్‌మెన్‌లు భారీ స్కోర్‌లతో జట్టుకు విజయాలు అందించారు. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. పాకిస్తాన్ 2022 సంవత్సరం షార్జాలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్ బౌలర్లను ఉతికారేసింది. పాక్ కెప్టెన్ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ చేసిన భారీ భాగస్వామ్యంతో 193 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. ఈ స్కోరు ఆసియా కప్ %ు%20 చరిత్రలో పాకిస్తాన్ జట్టుకు అత్యధిక స్కోరు. భారత్ జట్టు చేసిన స్కోరు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉంది. భారత్ 2022లో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత




ప్రదర్శన చేసింది. ఇండియా 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ అద్భుత బ్యాటింగ్‌తో భారత్ భారీ స్కోర్ సాధించింది. ఈ మ్యాచ్ లో హాంకాంగ్ ఓడిపోయింది. శ్రీలంకతో 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శ్రీలంక జట్టు 19.2 ఓవర్లలో




బంగ్లా ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు అద్భుతంగా రాణించి జట్టును గెలిపించారు. బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 183 పరుగులు



చేసింది. అయితే, ఇంత పెద్ద స్కోరు చేసినా బౌలర్లు డిఫెండ్ చేయలేకపోయారు. శ్రీలంక చివరి ఓవర్లలో అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.



# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటమే నా లక్ష్యం

## నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు


## ఆటపై విసుగు వచ్చేవరకే ఆడుతూనే ఉంటాను

## టీమ్? ఇండియాకు సీనియర్ ప్లేయర్? మహ్మద్ షమీ

టీమ్? ఇండియాకు సీనియర్ ప్లేయర్? మహ్మద్ షమీ తన రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో తన పేరు కూడా జాబితాలో ఉందన్న రూమర్స్‌పై షమీ స్పష్టతనిచ్చాడు. రెండేళ్లుగా టెస్టు క్రికెట్ ఆడని షమీ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా, 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటం తన లక్ష్యమని చెప్పాడు. "నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు. ఆటపై విసుగు వచ్చేవరకే ఆడతాను. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం లేకపోతే దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతా.



నేను రిటైర్ అయితే ఎవరి జీవితాలు బాగుపడతాయో చెప్పండి అప్పుడు ఆలోచిస్తా. అంతవరకు ఇలాంటి ఊహాగానాలకు విలువే లేదు" అని షమీ స్పష్టం చేశాడు. తాజాగా తన ఫిట్‌నెస్ పరిస్థితిని కూడా వివరించాడు. "గత రెండు నెలల్లో శరీర బరువును కంట్రోల్ చేశా. నైపుణ్యాలను పదును పెట్టా. సుదీర్ఘంగా స్పెల్స్ వేసేలా ప్రాక్టీస్ చేస్తున్నా. ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో కూడా కష్టపడి సాధన చేశా. ఇప్పుడు అన్ని విషయాల్లో కంఫర్ట్‌గా ఉన్నా" అని చెప్పాడు. "నాకు ఇప్పటికీ ఒక కల ఉంది వన్డే వరల్డ్‌కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలి. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరాం. అభిమానుల మద్దతుతో అక్కడికి వెళ్లాం. కానీ ఫైనల్లో కొంచెం అదృష్టం కలిసి వచ్చిఉంటే ట్రోఫీ మనదే అయ్యేది" అని షమీ గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి షమీ రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలు కేవలం గాలివార్తలేనని తాను ఇంకా టీమ్?ఇండియాకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. ఇటీవల షమీ ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు. షమీ తన చివరి వన్డే మ్యాచ్?ను 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో ఆడాడు. అదే ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్. ఆ మ్యాచ్?లో టీమ్?ఇండియా పరాజయంపాలై వరల్డ్ కప్?ను చేజార్చుకుంది. ఆ తర్వాత గాయం కారణంగా షమీ అంతర్జాతీయ క్రికెట్?కు దూరమయ్యాడు. ఇటీవలే ఇంగ్లాండ్?తో ఐదు టీ20ల సిరీస్?లో షమీ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి రెండు మ్యాచ్?లు ఆడాడు. అయితే ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.



# ఉత్కంఠభరిత యాత్ర..కేదార్ కంఠ!

ఉత్తరాఖండ్.. హిమాలయ పర్వత సానువుల్లో ఉన్న దేవభూమి. మహర్షులు నడయాడిన పుణ్యస్థలి. ఎత్తయిన కొండలు, పచ్చని నేల, చూపు తిప్పుకోనివ్వని ప్రకృతి రమణీయత ఈ ప్రాంతం సొంతం. ఈ రాష్ట్రంలోని ఉత్తరకాశి జిల్లాలో సముద్ర మట్టానికి 12,500 అడుగుల ఎత్తులో ఉన్న అత్యంత సుందరమైన పర్వత శిఖరం.. కేదార్ కంఠ. అక్కడికి వెళ్లిరావడం ఓ జీవితకాల అనుభవం.శీతకాలంలో ఇక్కడి పర్వత ప్రాంతాలన్నీ మంచు దుప్పటి కప్పేసుకొని అత్యంత రమణీయంగా కనిపిస్తుంటాయి. ఆ మంచు పర్వతాలపై ప్రసరించిన భానుడి కిరణాలు మిరుమిట్లు గొలుపుతూ ప్రత్యేకమైన అనుభూతిని పంచుతాయి. ఉత్తరాఖండ్, ఉత్తర కాశి జిల్లాలో 8,500 అడుగుల ఎత్తులో ఉన్న ఒక చిన్న గ్రామం నైట్వాడ్. ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో కేదార్ కంఠ పర్వత శిఖరం ఉంది. సాహస యాత్రికులు











ఆ శిఖరాన్ని చేరుకోవడానికి నైట్వాడ్ నుంచి ట్రెక్కింగ్ ప్రారంభం అవుతుంది. యూత్ హాస్టల్స్ అసో సియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్ఏఐ) ఆధ్వర్యంలో ప్రతి ఏటా డిసెంబర్‌లో కేదార్ కంఠ ట్రెక్కింగ్ ప్రోగ్రామ్ జరుగుతుంది. రోజూ ఇరవై ఇరవై అయిదు మంది బృందంగా మొత్తం ఇరవై బ్యాచ్‌లు బయల్దేరతాయి. ఇందుకోసం ముందుగానే బుకింగ్ చేసుకోవాలి.

## చలో ముస్సోరి క్యాంప్..

ఆరోజు మధ్యాహ్నం ఢిల్లీ నుంచి రైలులో ప్రయాణమై రాత్రి 10 గంటలకు ముస్సోరి చేరుకున్నాం. మరుసటి రోజు బయలుదేరాల్సిన బ్యాచ్ వాళ్లంతా ముందురోజు రాత్రికే ముస్సోరి క్యాంప్ చేరుకోవాలని నిబంధన. ఆ రాత్రి క్యాంప్ ఫైర్ వేసుకొని.. చలిని ఎంజాయ్ చేశాం. పాటలు వింటూ, డ్యాన్స్ చేస్తూ ఉల్లాసంగా గడిపాం. ఉదయమే బయల్దేరాల్సి ఉన్నా.. ముసుగుతన్ని పడుకోవడానికి ఎవరూ ఆసక్తి చూపలేదు. అలా ఆ రాత్రి తీపి జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఏడున్నరకు ముస్సోరి నుంచి ఇరవై మంది బ్యాచ్.. రెండు వాహనాల్లో బయల్దేరి సాయంత్రం 4 గంటలకంతా నైట్వాడ్ చేరుకున్నాం. పర్వత ప్రాంతం కావడం, దారి పొడవునా అత్యంత రమణీయమైన ప్రకృతి సంపద తోడవడంతో.. ప్రతి అడుగునూ ఆస్వాదిస్తూ వెళ్లాం. నూట అరవై కిలోమీటర్లు వెళ్లడానికి మాకు ఎనిమిది గంటలు పట్టింది. నైట్వాడ్‌లోని ఓ పాఠశాలలో వైహెచ్ఏఐ వారి బేస్ క్యాంప్ ఉంది. అక్కడ మా ధ్రువపత్రాలు చూపించాం. మాకు కేటాయించిన గదుల్లో సామాన్లు సర్దుకున్నాం. రాత్రి భోజనం తర్వాత, క్యాంప్ ఇన్‌చార్జి సమావేశం ఏర్పాటుచేశారు. అనేక సూచనలు ఇచ్చారు. వాటిని మననం చేసుకుంటూ నిద్రకు ఉపక్రమించాం.

## చలి..పులి

మరుసటి రోజు ఉదయం ఆరు గంటలకే నిద్రలేపారు. విపరీతమైన చలి. గంటసేపు మాతో వ్యాయామం చేయించారు. ఆ తర్వాత వేడివేడి టిఫిన్, టీ ఇచ్చారు. ఆ సమయంలో అది అమృతంలా అనిపించింది. తొమ్మిది గంటలకు అందరికీ ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. అక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శరీరం తనను తాను సర్దుబాటు చేసుకోడానికి 'ఐక్లెమేటైజేషన్ వాక్' పేరుతో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్ణ మందిరం వరకూ వాకింగ్ తీసుకెళ్లారు. తిరిగి వచ్చాక మధ్యాహ్న భోజనం, విశ్రాంతి. సాయంత్రం టీ తర్వాత మరుసటి రోజు ట్రెక్కింగ్‌కు సంబంధించిన సూచనలు చేశారు. రాత్రి భోజనాల తర్వాత కాసేపు ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రామ్స్ నడిచాయి. ట్రెక్కింగ్ పూర్తి చేసుకొని వచ్చినవాళ్లు, మరుసటి రోజు వెళ్లాల్సినవాళ్లు.. అంతా కలిసి ఆడిపాడాం. పొద్దున్నే ట్రెక్కింగ్ ప్రారంభం. ఉదయం ఏడింటికల్లా అల్పాహారం ముగించుకొని లంచ్ ప్యాక్ చేసుకొని 20మంది బృందంగా.. ఇద్దరు గైడ్‌లతో ట్రెక్కింగ్ స్టార్ట్ చేశాం. దారి పొడవునా దేవదారు, పైన్ వృక్షాలు. ఇంకా ఎన్నో అరుదైన వృక్ష జాతులు. అందమైన జంతువులు కూడా కనువిందు చేశాయి. ఎనిమిదింటికి బయల్దేరి మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకుంటూ ఎనిమిది కిలోమీటర్ల మేర నడిచి సాయంత్రానికి జలోటా థాచ్ చేరుకున్నాం. పదివేల అడుగుల ఎత్తులో ఒక సెలయేరు పక్కన మా క్యాంప్ ఏర్పాటు చేశారు. ఆ సెలయేరు మొత్తం గడ్డకట్టి పోయింది. వంటకైనా, తాగడానికైనా.. మంచును కరిగించి వేడిచేసిన నీళ్లే దిక్కు. క్యాంప్ చేరుకోగానే వేడివేడి ఆలుబోండాలు, టీ అందించారు. సాయంత్రం ఐదున్నరకు అక్కడి నుంచే సూర్యాస్తమయాన్ని ఆస్వాదించాం. అక్కడే గంటసేపు గడిపాం. అసలు సమయమే తెలియలేదు. ఇక రాత్రికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చెప్పి ఏడింటికే భోజనం ఏర్పాటు చేశారు ఇన్‌చార్జి. రోజంతా ట్రెక్కింగ్‌లో అలసిపోవడం వల్ల తొందరగానే నిద్రపట్టింది. మరుసటి రోజు ఉదయం 8 గంటలకు టిఫిన్ చేసి లంచ్ ప్యాక్ చేసుకొని మళ్లీ ట్రెక్కింగ్ పారంభించాం. మా టార్గెట్ లొకేషన్ పుఖ్రోల థాచ్.. పదకొండువేల అడుగుల ఎత్తులో ఉంది. ఎక్కడ చూసినా తాజా మంచు. మధ్య మధ్యలో హిమపాతం, హరివిల్లు.. మా యాత్రానుభూతిని రెట్టింపు చేశాయి. ఢిల్లీలో అత్యంత కాలుష్య వాతావరణంలో బతుకుతున్న నన్ను స్వచ్ఛమైన ప్రకృతి, నీలిరంగు ఆకాశం, తెల్లటి మేఘాలు.. మరో లోకంలో విహరింపచేశాయి. ప్రకృతి ప్రేమికులు ఇంతకుమించి ఇంకేం కోరుకుంటారు? ఆ అనుభూతి కోసమే దేశం నలుమూలల నుంచీ ఎంతోమంది శ్రమకోర్చి వస్తారు. మా బృందంలో కూడా 10 రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రకృతి ప్రేమికులు ఉన్నారు. అలా 8 కిలోమీటర్ల ట్రెక్కింగ్ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు పుఖ్రోల థాచ్ క్యాంప్ చేరుకున్నాం. వేడివేడి టీ, స్నాక్స్ ఆరగించి సేదతీరాం. ఆ రోజు రాత్రి టెంపరేచర్ మైనస్ 10 వరకు పడిపోవచ్చని మా క్యాంప్ ఇన్‌చార్జి చెప్పారు. తగిన జాగ్రత్తలు సూచించారు.

## వెన్నెల వెలుగులు

తెల్లవారుజామునే 2:30కి నిద్ర లేపారు. మూడు గంటలకల్లా సిద్ధమయ్యాం. వేడివేడి మ్యాగీ, టీ ఇచ్చారు. థర్మాస్‌లో వేడి నీళ్లు నింపుకొని, బ్యాగులు క్యాంప్‌లోనే వదిలేసి హెడ్ టార్చ్ వేసుకొని కేదార్ కంఠ శిఖరానికి బయల్దేరాం. శిఖరాన్ని చేరుకోడానికి 4 కిలోమీటర్ల ట్రెక్కింగ్ చేయాలి. మధ్యలో కొంత కష్టతరమైన దారి ఉంటుంది. పౌర్ణమి రాత్రి కావడంతో చంద్రుని కాంతిలో ప్రకృతి సోయగాలు చూడముచ్చటగా అనిపించాయి. అలా 4 కిలోమీటర్ల ట్రెక్కింగ్ తర్వాత ఉదయం ఆరున్నరకు కేదార్ కంఠ శిఖరం చేరుకున్నాం. ఆకాశం అరుణమయమై అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించింది. ఆ ఎత్తు నుంచి 360 డిగ్రీల్లో ఎటు చూసినా ప్రకృతి సోయగాలు వర్ణనాతీతం. ఉదయం ఏడు గంటలకు మెల్లమెల్లగా మబ్బులను చెరిపేసుకుంటూ సూర్య భగవానుడు దర్శనం ఇచ్చాడు. అదొక అనిర్వచనీయమైన అనుభూతి. మైనస్ 15 డిగ్రీల వాతావరణ పరిస్థితుల్లో అరగంట సేపు సూర్యోదయాన్ని ఆస్వాదించి తిరుగు ప్రయాణం ప్రారంభించాం. పదిన్నరకంతా క్యాంప్ చేరుకున్నాం. పదకొండు గంటలకు భోజనం చేసుకొని 9 వేల అడుగుల దిగువన ఉన్న అఖోటి థాచ్‌కి బయలుదేరాం. సాయంత్రం 4 గంటలకు క్యాంప్ చేరుకొని టీ, స్నాక్స్ తీసుకొని ఆ రాత్రికి క్యాంప్‌లోనే ఉండిపోయాం. రాత్రంతా, గత ఐదు రోజులూ తీసిన అద్భుతమైన చిత్రాలను ఇచ్చిపుచ్చుకున్నాం. ఆనందాన్ని పంచుకున్నాం. మరుసటి రోజు.. ఉదయం అఖోటి థాచ్‌లో బయల్దేరి సాయంత్రానికి నైట్వాడ్ క్యాంప్‌కు చేరుకొన్నాం. ట్రెక్ పూర్తి చేసినట్టుగా.. అధికారులు అందించిన సర్టిఫికెట్ తీసుకొని రాత్రి అక్కడే బసచేశాం. తెల్లారగానే నైట్వాడ్ నుంచి డెహ్రాడూన్ బయల్దేరాం. సాయంత్రం డెహ్రాడూన్ నుంచి ఢిల్లీ రైలులో జ్ఞాపకాల లగేజీతో ఇంటికి చేరుకున్నాం.





అక్షరకలం
తెలుగు దినపత్రిక







## ట్రోల్స్ గురించి ఆలోచించలేదు!

జాన్వీకపూర్, ఇషాన్ కట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'హోమ్‌బౌండ్' సినిమా విడుదలకు ముందే అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రశంసలు దక్కించుకుంటున్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రానికి స్టాండింగ్ ఓవేషన్ దక్కింది. ఇటీవలే ఈ చిత్రాన్ని టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కూడా ప్రదర్శించగా..అక్కడ కూడా ప్రశంసలు వెల్లువెత్తాయి. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి జాన్వీకపూర్ ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.ఈ సినిమా ఒప్పుకునేముందు ఎలాంటి అంచనాలు పెట్టుకోలేదని, ఓ సాధారణ సినిమాగానే భావించానని జాన్వీకపూర్ పేర్కొంది. షూటింగ్ టైమ్‌లోనే సినిమా గొప్పతనం అర్థమైందని, టీమ్ అందరిలో ఏదో అద్భుతాన్ని సృష్టించబోతున్నామనే భావన కలిగిందని చెప్పింది. 'కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాకు పది నిమిషాల పాటు స్టాండింగ్ ఓవేషన్ లభించడంతో ఈ కథ ఎంతగా ఒక్కొక్కరి హృదయాల్ని కదిలించిందో అర్థం చేసుకున్నా. గొప్ప కథలో భాగమైనందుకు గర్వంగా అనిపించింది' అని జాన్వీకపూర్ తెలిపింది. ఈ తరహా చిత్రాల వల్ల ట్రోల్స్ ఎదుర్కోవాల్సి వస్తుందని చాలామంది తనతో చెప్పారని, కానీ ట్రోల్స్ గురించి ఏరోజూ పట్టించుకోలేదని జాన్వీకపూర్ వ్యాఖ్యానించింది. భారతీయ జర్నలిస్ట్ బషరత్‌పీర్ న్యూయార్క్ టైమ్స్ పత్రికలో రాసిన కథనం ఆధారంగా 'హోమ్‌బౌండ్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఉత్తరాదిలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు సూరత్ నగరానికి చేరుకొని అక్కడ పోలీస్ ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించారు.---




## మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ-మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ్ఫ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ-మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాతలకు తడిసి మోపెడు అవుతున్న వ్యానిటీ ఖర్చు

ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యవం భారీగా పెరిగింది. మారుతున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధారణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ- వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్‌కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొందరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ- వ్యాన్లలో వస్తారు. వ్యానిటీ- వ్యాన్ల గురించి చెబుతూ.. ఓ స్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు



## క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృత్రిక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం.




## మమ్ములను శతృవుల్లా ఎందుకు చూస్తున్నారు మేమేం తప్ప చేశాం..నటుడు మోహన్ లాల్

అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ-లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు- రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీ-లోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు.



# 8వ వేతన సంఘంతో సిరాజ్ జీతం ఎంత?

భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత జట్టును ఓటమి అంచునుంచి విజయాలకు చేర్చిన కీలక ఆటగాళ్లలో హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిరాజ్ ఒకడు. ఈ ఫాస్ట్ బౌలర్ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో సిరీస్ లో భారత్, ఇంగ్లాండ్ రెండు జట్ల నుంచి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ముఖ్యంగా ఇండియా చివరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ సిరాజ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్‌ను ఓడించగలిగింది. ఇంగ్లాండ్‌పై సిరీస్ ఓటమిని తప్పించుకుని సగర్వంగా డ్రా చేసుకున్న తరువాత ఎటు చూసినా మహ్మద్ సిరాజ్ ట్రెండింగ్‌లో ఉన్నాడు. సిరాజ్ లైఫ్ స్టైల్, శాలరీ, అతడి గత ప్రదర్శనలకు సంబంధించిన రికార్డులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మహ్మద్ సిరాజ్ టీమిండియాకు చేస్తున్న సేవలు గుర్తించి అతనికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోస్ట్ ఇచ్చింది. భారత జట్టుకు అపూర్వ విజయాలలో కీలక ఆటగాడిగా ఉన్న సిరాజ్‌కు పదవి ఇవ్వడం గౌరవంగా భావిస్తామని



సీఎం రేవంత్ రెడ్డి ఆ సమయంలో అన్నారు. బీసీఐ, ఐపీఎల్ ద్వారా సిరాజ్‌కు కోట్ల రూపాయల ప్యాకేజీ వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే డీఎస్పీ ఉద్యోగం ద్వారా సిరాజ్ ఎంత జీతం తీసుకుంటున్నాడు. త్వరలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, అతని జీతం ఎంత పెరుగుతుంది అని ట్రెండింగ్ అవుతోంది. తెలంగాణలో డీఎస్పీగా నెలకు 58,850 నుంచి 1,37,050 వరకు జీతం లభిస్తుంది. మహ్మద్ సిరాజ్‌కు సైతం అదే రీతిలో వేతనం అందుతుంది. దీంతో పాటు అతనికి ఇంటి అద్దె అలవెన్స్ , మెడికల్ అలవెన్స్, ట్రావెల్ అలవెన్స్, ఇతర అలవెన్సులు కూడా లభిస్తాయి. ఈ జీతం 7వ వేతన సంఘం కింద అందుకుంటున్నాడు సిరాజ్. దీనిలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు. త్వరలో దేశంలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, ఫిట్‌మెంట్



ఫ్యాక్టర్ దాదాపు 2.57కి పెరగవచ్చు. దీనివల్ల సిరాజ్ వంటి డీఎస్పీ అధికారుల జీతంలో భారీగా పెరుగుదల ఉంటుంది. అప్పుడు సిరాజ్ కనీస జీతం 80,000 రూపాయల కంటే ఎక్కువ కావచ్చు. గరిష్ట వేతనం 1.85 లక్షలకు చేరుకుంటుందని సమాచారం. హైదరాబాద్ వీధుల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు మహ్మద్ సిరాజ్. నేడు భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్ ప్రయాణం ఒక సినిమా కథ కంటే తక్కువ కాదని అతడ్ని దగ్గర్నుంచి చూసిన వారు చెబుతారు. సిరాజ్ తండ్రి ఆటో డ్రైవర్, కాగా తల్లి సాధారణ గృహిణి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని తట్టుకుటి నిలబడ్డాడు. ఎంతగానో శ్రమించి అంచెలంచెలుగా ఎదిగి టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. తన బౌలింగ్ ప్రదర్శనతో జట్టులో కీలక



బౌలర్‌గా మారాడు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో 2 టెస్టుల్లో బుమ్రా లేకపోతే ముందుండి ఆ మ్యాచ్ లలో భారత్ జట్టుకు విజయాలు అందించాడు. కేవలం తెలంగాణ యువతకే కాదు నేడు యావత్ భారతదేశంలో యువతకు స్ఫూర్తిగా నిలిచాడు సిరాజ్.

# ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్

టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు, అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 908 రేటింగ్ పాయింట్లతో టాప్ పొజిషన్ కొనసాగిస్తున్నాడు. ఇంగ్లాండ్ కే చెందిన హ్యారీ బ్రూక్ 2, కేన్ విలియమ్సన్ 3, స్టీవ్ స్మిత్ 4, యశస్వీ జైస్వాల్ 5వ స్థానాల్లో నిలిచారు. టెస్ట్‌లో నంబర్ 1 ఆల్ రౌండర్‌గా రవీంద్ర జడేజా కొనసాగుతున్నాడు. ఇంతకు ముందు 7వ స్థానంలో ఉన్న జో రూట్ ఇప్పుడు 8వ స్థానానికి పడిపోయాడు. గస్ అట్కిన్సన్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకున్నాడు. టాప్ 5 లో ఎలాంటి మార్పు లేదు. టెస్టు ఆల్ రౌండర్లలో జడేజా ఆదిపత్యం కొనసాగుతోంది. 405 రేటింగ్ పాయింట్లతో జడేజా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న మెహదీ హసన్ కంటే ఏకంగా 100 రేటింగ్ పాయింట్లు అధికంగా జడేజా ఖాతాలో ఉన్నాయి. బెన్ స్టోక్స్ 3, వియాన్ ముల్డర్ 4, పాట్ కమిన్స్ 5వ స్థానాల్లో ఉన్నారు.

# ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

### ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి

### భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్




బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్ధం చేయాలని అశ్విన్ సూచించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఆకాశ్ దీప్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా ఆడారని, అలాంటి వాళ్లను ప్రొత్సహించాలని, అర్షదీప్ సింగ్ లాంటి యువ బౌలర్లను సిద్ధం చేయాలని తెలిపాడు. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ 2–2 తో డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. తొలి, మూడో టెస్టులో ఇంగ్లాండ్ గెలవగా, రెండు, ఐదో టెస్టులో ఇండియా గెలిచింది. నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. భారత కెప్టెన్ శుభమాన్ గిల్, ఇంగ్లాండ్ విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.



# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్–3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# వృద్ధులకు నిత్యవసర సరుకులు అందజేత



**వలిగొండ సెప్టెంబర్ 14 అక్షరకలం**

:మండలం పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన గంగాదారి నర్సమ్మ,మహ్మద్ కాజాబి,గంగాదారి బిక్షపతి, బండారి మీనమ్మ,వృద్ధులకు అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు ఏజెఆర్ ఫౌండేషన్ అదినేత ఎలిమినేటి జంగారెడ్డి,ప్రతి నెల నిత్యవసర సరుకులతో పాటు వంట సామాగ్రి అందజేసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటూ,వృద్ధులకు అండగా నిలుస్తున్నారు.ఏజెఆర్ ఫౌండేషన్ అదినేత జంగారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని,వారి సేవ నిరతి విరామం లేకుండా కొనసాగడం గొప్ప విషయ మని పలువురు పేర్కొన్నారు..

# ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

### గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

### గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం

### అనంత సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అనంతపురం,**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇందప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.



# బుద్ధవనం సందర్శించిన డిప్యూటీ అకౌంటెంట్ జనరల్





**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 14: అక్షర కలం ):**

నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని ఆదివారము నాడు తెలంగాణ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సంజయ్ కామినేని సందర్శించారు. అంతకుముందు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును, ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించి మహాస్థూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే వీడియోని వీక్షించారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర వీరిని బుద్ధ వనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, చారిత్రక వివరాలను తెలియజేశారు. వీరితోపాటు సీనియర్ ఆడిట్ ఆఫీసర్ బ్రిజేష్ కుమార్, నాగార్జునసాగర్ డ్యాం డివిజన్ కార్యాలయ సూపర్డెంట్ దుర్గాప్రసాద్, ఎస్ పి ఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

### ఆడని సినిమాకు విజయోత్సవాలా? రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు అబద్ధాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట అనంతపురం సభపై జగన్ విమర్శలు



**అమరావతి,**

కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ .... సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్ధమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్-టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు- అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు- పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు.



# బీసీల 42% రిజర్వేషన్స్ సాధన కె ఆమరణ నిరహారా దీక్ష

## -నారాయణ వరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 26న తెలంగాణ రైతంగా సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బీసీల కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు . బీసీల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అని ఇక పోరాటం చేయకపోతే బీసీల తలరాతలు మారవని అటో, ఇటో తేల్చుకోవాల్సిన సమయం అసన్నమైంది అని అన్నారు . భవిష్యత్ తరాల కోసం ఈ పోరాటంలో అన్ని కుల సంఘాలు , రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కలిసి రావాలని పిలుపునిచ్చారు . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బీసీల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఇక వెనకడుగు వేయబమని శ్రీనివాస్ తీసుకుని నిర్ణయం చాలా గొప్పదని శ్రీనివాస్ కి మద్దతుగా రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సంఘం నాయకుల్ని సమీకరిస్తానని అన్నారు . జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మాట్లాడుతూ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించడం ద్వారా భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందని అందుకోసం శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం ఖమ్మం జిల్లాలో ఒక పెను విప్లవానికి దారి తీయాలని ఈ పోరాటంలో నిత్యం తన వెంటే ఉంటామని అన్నారు . జిల్లా ఉపాధ్యక్షులు తేలూరి రమేష్ మాట్లాడుతూ ఈ ఉద్యమంలో ఈ పోరాటంలో విద్యార్థులు యువత పెద్ద ఎత్తున కదిలి రావాలి అన్నారు . ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున బీసీలను సమీకరించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివ నాగేశ్వరరావు , ఖమ్మం పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి , కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మూడేపల్లి వెంకటాచారి , అమృతం మల్లికార్జున , కూరపాటి సతీష్ , బొల్లికొండ వెంకన్న , గడ్డంభాను కృష్ణమూర్తి , నాగేశ్వరావ పాల్గొన్నారు .

# చిట్యాల యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా ఐలపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం



**చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా సిలివేరు శేఖర్,నూతన అధ్యక్షులుగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఇబ్రహీంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షులుగా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారులుగా సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను,బెల్లం నవీన్,బొడ్డుపల్లి ఉపేందర్,గూడ శ్రీకాంత్,గణేష్, వరప్రసాద్,గౌరవ సలహాదారులుగా బెల్లం క్రాంతి కుమార్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సిలివేరు వెంకన్న,సాయినోజు శివ యదాసు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా నూతన అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ యువశక్తి యువజన సంఘం అభివృద్ధికి కోసం ప్రతి సభ్యులందరి సహకారంతో ముందుకు వెళుతూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘానికి మరింత పేరు వచ్చేలా కృషి చేస్తానని, సంఘంలో నూతనంగా సభ్యత్వం పొందాలనుకునే వారు పొందవచ్చని, ఇకనుండి ప్రతి కార్యక్రమాన్ని పదో వార్డు, మున్సిపాలిటీ ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి చర్చలు.. విఫలమైతే రేపటి నుంచి కాలేజీలు బంద్!

**అక్షర కలం/ హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణలో తేదీ 15 సోమవారం నుంచి వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా బంద్ చేస్తామని,తెలంగాణ ఉన్నంత విద్య సంస్థల ఫెడరేషన్ ఆదివారం సంచలన ప్రకటన చేసింది, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ,ఫార్మా నర్సింగ్, కాలేజీలు ఈ బంద్ లో పాల్గొననున్నట్లు ఫెడరేషన్ నేతలు వెల్లడించారు.నిధుల విడుదలపై నిన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుతో,జరిపిన చర్చలు విఫలమయ్యాయి.ఆదివారం మరోసారి మీటింగ్ జరగనుంది. సయోధ్య కుదరకపోతే రేపటి నుంచి ప్రొఫెషనల్ కాలేజీలు, డిగ్రీ, పీజీ కాలేజీలు బంద్ చేసే అవకాశం ఉంది. అటు ఇంటర్, డిగ్రీ కాలేజీలు సైతం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. 15 వ తేదీ నుండి ప్రతిపాదిత నిరవధిక సమ్మెను నివారించడానికి ప్రైవేట్ ప్రొఫెషనల్, డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యా లతో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను దశలవారీగా క్లియర్ చేయడం గురించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం ఆర్థిక మరియు విద్యా శాఖలతో ఈ అంశాన్ని సమీక్షించారని అధికారిక వర్గాలు తెలిపాయి. గత ఐదు సంవత్సరాలుగా పేరుకుపోయిన




దాదాపు రూ.8,000 కోట్ల బకాయిల ను యాజమాన్యాలు నిరసనకు కారణమని పేర్కొన్నాయి. గత సంవత్సరం ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ కోసం రూ.1,200 కోట్ల విలువైన టోకెన్లను జారీ చేసినప్ప టికీ, చెల్లింపు విడుదల చేయలేదని వారు ఆరోపించారు. తాము పెరుగుతున్న అప్పులను ఎదుర్కొంటు న్నామని, బోధనా, బోధ నేతర సిబ్బందికి జీతాలు చెల్లించలేకపోతున్నామని యాజమాన్యాలు తెలిపాయి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శనివారం తెలంగాణ ఉన్నత సంస్థల సంఘాల సమాఖ్య ప్రతినిధులతో సమావేశమై సమ్మెను విరమించుకోవాలని కోరారు.

# ఇరవై మూడు,ఇరవై నాలుగు తేదీల్లో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి





## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబీ నర్సారెడ్డి

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

ఈనెలఇరవైముడు,ఇరవైనాలుగు,తారీకుల్లో భద్రాచలం పట్టణంలో జరిగే భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎంపీ నర్సారెడ్డి జిల్లా నాయకులు వెంకట రామారావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బండారు చందర్రావు భవన్ నందు లంక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జరిగిన భద్రాద్రి మార్బులు వర్కర్స్ యూనియన్ మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎంబి నర్సారెడ్డి , వై వెంకట రామారావు లు, మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ మొదటిసారిగా భవన నిర్మాణ సంఘం రాష్ట్ర మహాసభలు భద్రాచలంలో ఈనెల ఎరవైముడు, ఇరవైనాలుగు,తేదీల్లో జరగనున్నాయని అన్నారు. ఆ మహాసభలలో మార్బుల్ రంగ కార్మికులు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణరంగం కార్మికులు సరైన పనులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరికీ వెల్ఫేర్ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు ఇప్పించాలని వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులన్నీ టిని తుంగలో తొక్కుతూ కార్మిక చట్టాలు అన్నిటిని రద్దుచేసినాలుగు.కార్మిక కోళ్లు తీసుకొచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులందరూ సంగటితంగా రాబోయే కాలంలో వారి హక్కుల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డుకి ఉన్నటువంటి నిధులను కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు, ఆ నిధులను పక్కదారి పట్టిస్తున్నదని దాని వలన అనేకమంది కార్మికులకు రావలసినటువంటి క్లే ములు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలను రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై ఈ నెలలో జరగబోయే రాష్ట్రమహాసభ లలో తీర్మానాలు చేస్తారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి మార్బుల్ వర్కర్స్ యూనియన్ ఆరోవ మహాసభలో వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి పెయింటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె జాకీ, భద్రాద్రి మార్బుల్ వర్కర్స్ యూనియన్ నాయకులు%బాఎ% భాష, పాల్వాయి మధు,ఎల్ సురేష్, ప్రసాద్ ,చంటి, వెంకటేష్ ,కాజా , హుస్సేన్, రాయుడు , రామావతరు ,గిఫ్తార్ సింగ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల త్యాగం మరువలేనిది

## గుండ్రాం పల్లి అమరవీరుల త్యాగానికి గుర్తుగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**





భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గుండ్రాం పల్లి గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందని సిపిఐ (ఎం) పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వీర తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి పార్టీ జెండా ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలకు గుర్తుగా పార్టీ దిమ్మపై పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గుండ్రంపల్లి గ్రామానికి ప్రత్యేకమైన స్థానం ఉందని, ఆనాడు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని,అన్నారు. వారి త్యాగాలకు గుర్తుగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుకుంటున్నామని వారి త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యుడు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొజ్జ చిన్న వెంకులు, వెంకన్న, మారయ్య, పెంజర్ల సైదులు మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి, మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల కార్యదర్శులు, శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య ఎండి జాంగిర్, కూరాకుల అంజయ్య, పెన్నింటి నారాయణరెడ్డి, సర్గాల మల్లేష్, జోగు గణేష్, విక్రమ్, మైదిన్, వెంకటేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# - డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం డివిజన్ నూతన అధ్యక్షుడిగా కూచిపూడినరేష్,కార్యదర్శిగా రావులపాటి నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నిక.







## - డి.వై.ఎఫ్.ఐ నూతన డివిజన్ కమిటీ 27 మందితో ,12 మంది ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నిక.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మ :డి.వై.ఎఫ్.ఐ నూతన ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా కూచిపూడి. నరేష్,కార్యదర్శిగా రావులపాటి.నాగరాజు లతో పాటు ఉపాధ్యక్షులుగానూతన డివిజన్ కమిటీ 27 మందితో ,12 మంది ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల రమేష్,బొడ్డు.మధు లు తెలిపారు.డివిజన్ ఉపాధ్యక్షులుగా యర్రా.సాయి, యాట.రాజేష్,దొంతేబోయిన.విన ోద్,షేక్.షరీఫ్,పొ ట్ల.హర్షవర్ధన్, సహాయ కార్యదర్శులుగా యం.డి. రెహమాన్, కొర్లపాటి.రాజేష్,బుద్ధి.సాయి, డివిజన్ కమిటీ సభ్యులుగా యం.డి పాషా,ధన్వన్.బిక్షం,దాసరి.గణేష్, వడానపు.ఉపేందం ్,దాసరి.ఎ ాసుదేవరాజ్, సల్ల.మహేష్,భూమా. మల్లిఖార ్జున్,బత్తుల. లక్ష్మణ్,షేక్.అబ్దుల్, దొంతు. గణేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు



కూచిపూడి.నరేష్,రావులపాటి.నాగరాజు లు మాట్లాడుతూ ఖమ్మం యువకిషోరాలు సత్తెనపల్లి.రామకృష ్ణ,నర్రా .రమేష్,యర్రా.శ్రీకాంత్ ల స్ఫూర్తితో ఖమ్మంలో బలమైన డి.వై.ఎఫ్.ఐ యువజనోద్యమంనీ నిర్మిస్తామని వారు తెలిపారు.

# టైలర్స్ కు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించండి

**ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి**

**దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు**








**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రోక్లైనర్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లే-అవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# -రిటైర్మెంట్ బెన్ఫిట్స్ను విడుదల చేయండి-జేఏసి డిమాండ్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం వచ్చే బెన్ఫిట్స్ను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. జేఏసి సమావేశం ఆదివారం రిక్కాబజార్ హైస్కూల్లో సింగారపు – జయరాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి -రావాల్సిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కమిటేషన్, గ్రాట్యూటి, న్యూ శాలరీ, జిఐఎస్, ఈఎల్ ఎన్ క్యాష్మెంట్స్, పిఆర్సి ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రతినెల రూ.700 కోట్లు పెండింగ్ బిల్లులకు చెల్లిస్తుందని వాటిలో ఉద్యోగ విరమణ పొందిన వారికి ప్రత్యేక కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాంచంద్రరావు, శాంతయ్య, ఆదినారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి









ఏలూరి శ్రీనివాసరావు

టీజీవో రాష్ట్ర అధ్యక్షులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఆదివారం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హెూంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్డ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బిఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ఆర్థిక అండ.... పీఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు

**అక్షర కలం/పాలేరు:**





తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమలాయపాలెం మండల పరిధిలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేసింది.తిరుమలాయపాలెం, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, అజ్మీర్ తండా, హైదర్ సాయిపేట, జోగులపాడు, చంద్రు తండా, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఏలూవారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపేడ, సోలీపురం, కాకరవాయి, సుద్దవాగు తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, సుబ్లేడు, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, మేడిదపల్లి, తాళ్లచెర్వు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లోని 70 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది. కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తోమాలలకు అన్యాయం జరిగింది-అల్లాడి పాల్ రాజ్

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

ఆదివారం స్థానిక అయ్యప్ప కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణాలో జీవో తోభై తొమ్మిది తో ఎస్సీలలోని యాభై ఎనిమిది కులాలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది.. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ను అసలు పాటించకుండా... ఎస్సీల కోసం అధ్యయనం చేయడానికి వేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ రిపోర్టును. అసెంబ్లీలో అందరు సభ్యులకు ఇవ్వకుండా.. ఏకపక్షంగా వర్గీకరణ పేరుతో ఎస్సీ ల లోని మాల కులాలతో పాటు యాభై ఎనిమిది కులాలలోని విద్యార్థులకు ఉద్యోగులకు. ఉద్యోగాలలో ప్రమోషన్ రాకుండా.. విద్యార్థులలో ఉన్నత చదువుల కోసం అడ్మిషన్లు రాకుండా.. ఈ డబ్ల్యూ ఎస్ వర్గాల కంటే కూడా రోస్టర్ విధానంలో ఎస్సీలలోని యాభై ఎనిమిదికులాలకు పూర్తిగా అన్యాయం చేసినారని ఇది తెలంగాణలోని నలభై లక్షల మంది మాల సమాజానికి విద్యాఉద్యోగాలు రాకుండా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందనే భావన తెలంగాణ మాల సమాజం అభిప్రాయపడుతున్నదని . వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకొని మంత్రివర్గ ఉప సంఘం తో, మాల ప్రజా ప్రతినిధులతో చర్చించి ఎస్సీలలో యాభై ఎనిమిద కులాలకు న్యాయం చేయాలని ఆయన ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాంతిరాజు, చీకటి దసింబాబు, దేగల శివ, బర్ల రామకృష్ణ, నానిబాబు, రాజు, సామ్యూల్, కొండ, శ్రీన పాల్గొన్నారు.



# భగవాన్‌దాస్ కాలనీలో దసరా మహోత్సవాలకు రంగం సిద్ధం

**అక్షరకలం/ భద్రాచలం ప్రతినిధి**

భద్రాచలం భగవాన్‌దాస్ కాలనీ మరియు గోల్డ్ స్మిత్ కాలనీల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భగవాన్ దాస్ కాలనీలోని కుంజా ధర్మ ఇంటి వద్ద ఈ నెల సెప్టెంబర్ ఇరవై రెండునుండి అక్టోబర్ నాల్గవ తారీకు వరకు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరగనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు, కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావనలను పెంపొందించేలా ఉంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా,మూడా హరినాథ్, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణప్రియ, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 13,814 కేసుల పరిష్కారం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస**



**నల్లగొండ, సెప్టెంబర్,14 (అక్షర కలం):**

1.జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న కేసులు 699 2.డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 5319 3.ఈ పెట్టి కేసులు 7796. 4.సైబర్ క్రైమ్ 135 కేసులలో 54,08,392 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగింది జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 13,814 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## నబీ కే షాన్ మే అమన్ క జులూస్







**అక్షర కలం,ఆమనగల్లు:**

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆమనగల్ పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మాసూమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీకి ముస్లిం మైనార్టీ నాయకులు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి సిఐ జానకిరామ్ రెడ్డి , ఎస్సై వెంకటేష్ మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు పాపిశెట్టి రాము,లు ముఖ్య అతిథులుగా హాజరై జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మాసూమ్ తోకలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై నారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది.మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబి వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు.జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు గౌస్ మైనుద్దీన్, జబ్బార్, సయ్యద్ ఖలీల్ ,రజాక్, జలాల్ ,అఫ్జల్, ఎంఎ పాషా, నయుం, అజహర్, కరెంటు వహీద్, ఫారూక్,అబూ, అమీర్ పాషా, అబ్బాస్, అలీమ్ , కలీం, హఫీజ్ నూర్ ముస్తఫా నౌ జవాన్ కమిటీ సభ్యులు అహ్మద్,అసద్, అఫ్రోజ్, గౌస్, ఫిర్దోజ్, ఫహాద్, ఆఫ్రిది, అక్బర్ ,ఇమ్రాన్ ,సోహెబ్, సోహెల్, సమీర్, సల్మాన్, ముదస్సిర్, సోను, పాషా, ముజామిల్, రేహాన్, హనీఫ్, ఇద్రేస్ , అబేదా, ముబాషీర్ తదితరులు ఉన్నారు.

# మానవత్వం, శాంతి, సోదరభావమే ప్రవక్త మహమ్మద్ గారి నిజమైన సందేశం...

**నల్లగొండలో ఘనంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీ..**

**ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి స్ఫూర్తి,యువత ఆయన మార్గంలో నడవాలని పిలుపుసీఐ**

**ప్రేమ, దయ, ఐక్యత పాఠం గుర్తు చేస్తూ మిలాద్ జులూస్ కమిటీ ఆధ్వర్యంలో**

**విశేషంగా ర్యాలీ...**

**ప్రశాంతంగా ముగిసిన ర్యాలీ**







**నల్లగొండ, సెప్టెంబర్ 14 (అక్షర కలం )**

నల్లగొండ పట్టణ కేంద్రం లో మిలాద్ జులుస్ కమిటీ ఆధ్వర్యం లో మిలాద్ ఉన్ నబి సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పట్టణ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు..అనంతరం సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రవక్త మహమ్మద్ ప్రపంచ మానవాళి కి స్ఫూర్తి దాయకం అని యువత వారి మార్గాన నడవాలి అని కులమతాలకు అతీతంగా మిలాద్ జులుస్ నిర్వహించుకోవాలని, ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మిలాద్ జులూస్ కమిటీ వారికి,మరియు పట్టణ ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు..మిలాద్ జులుస్ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ..మిలాద్ జులూస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషం గా ఉందని మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా వారి ప్రేమలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి లు ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు... ఈ ర్యాలీ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి మెట్ల దగ్గర నుంచి ప్రారంభమై క్లాక్ టవర్ ఆర్పి రోడ్డు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఓల్డ్ సిటీ చౌరస్తా గంజి ఏరియాల నుంచి తిరిగి దర్గా మెట్ల వద్దకు భారీ ర్యాలీ చేరుకున్నది.. అనంతరం కమిటీ సభ్యులు దాదాపు 500 మందికి ప్రభుత్వ ఆసుపత్రి లోని పేషంట్లకు, నిరుపేదలకు పటేల్ ఫుడ్స్ వారి రాగి బిస్కెట్లు మరియు పండ్లు, పౌష్టిక ఆహారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మిలాద్ జులుస్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సల్మాన్ ఖాద్రి, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫాజిల్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఉబేదుల్లా ఖాద్రి, అడ్వైజర్ ఎండి కలీమ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జమాల్ ఖాద్రి, అడ్వకేట్ మసీయుద్దిన్, మాజీ ఏఐఎంఐఎం జిల్లా నాయకులు అహ్మద్ కలీం, సయ్యద్ లతీఫ్ షావుల్లా ఖాద్రి ముజావర్ సమీ ఖాద్రి, సుఫియా ఖాద్రి, తబరేస్ ఖాద్రి, అవేస్ ఖాద్రి, నసిర్, ఫిరోజ్, ఉమైర్ మరియు పుర పట్టణ ప్రముఖులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిస్కారం: పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -712, ఈ పెట్టి కేసులు -775, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు -2972, మైనర్ డ్రైవర్ కేసులు-8, సైబర్ కేసులు -158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అం దజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యా యం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారు లను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంతాపం

**అక్షర కలం/ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శ్రీహరి సర్పంచ్‌గా, సింగిల్ విండో ఛైర్మన్ గా,ఎంపీపీగా, జడ్పీటీసీగా కోహెడ మండలం, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలందించారని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన మృతి బీఆర్ఎస్ కు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని చెప్పారు.శ్రీహరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**చిట్యాల : అక్షరకలం (ప్రతినిధి)**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈనెల 17న ప్రతి బూతులో జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని చిట్యాల బిజెపి మండల అధ్యక్షుడు పీక వెంకన్న ముదిరాజ్ బిజెపి కార్యకర్తలకు ఆదేశించారు. ఆదివారం చిట్యాల లో నిర్వహించిన సేవా పక్షం మండల కార్యశాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో ప్రజా ఆకర్షణ పథకాలను అమలు చేస్తూ వరుసగా మూడు పర్యాయాలు బిజెపి అధికారంలో ఉండేలా కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బ్లడ్ క్యాంపులు, ప్రతిభ కలిగిన దివ్యాంగులకు సన్మానం, ప్రతి బూతులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చిట్యాల మండలంలో బిజెపి అభ్యర్థులు అధిక స్థానాల్లో పోటీ చేసి విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఆకుల వెంకన్న, గోపాల్ రెడ్డి, వరికుప్పల నరసింహ, అశోక్, నరేంద్ర చారి, కోటేష్, సాయికిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చిట్యాల బీ అక్షర కలం (ప్రతినిధి)**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్త నర్సింహారెడ్డి, సుంకరి నరసింహ లు ఇటీవల అనారోగ్య బారినపడి చికిత్స నిమిత్తం వారికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి ఆదివారం నాడు లబ్ధిదారులకు అందజేశారు. పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ మండలి చైర్మన్ గుత్తా



సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మంజూరయ్యాయి ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలగోని స్వామి, పట్ల జనార్ధన్, జలపాల శ్రీను, పాకాల దినేష్, మర్రి రమేష్, కురుపటీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955